సమావేశంలో మాట్లాడుతున్న భూపాలపల్లి కలెక్టర్ భవేశ్‌మిశ్రా

ప్రజావాణి అర్జీలను సత్వరం పరిష్కరించాలి

● పెండింగ్ దరఖాస్తులపై దృష్టి సారించాలి ● కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 15 : ప్రజావాణి అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని భూపాలపల్లి కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అన్ని శాఖల జిల్లా అధికారులతో కలిసి ఆయన ప్రజావాణి నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం, పెన్షన్లు తదితర సమస్యలపై 22 దరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు పంపించినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని, పరిష్కరించిన దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

భూపాలపల్లి పట్టణంలో వేసవిలో నీటి ఎద్దడి నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సింగరేణి, మున్సిపాలిటీ అధికారులను కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. సోమవారం ఆయన కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తాగునీటి సమస్య అధికంగా ఉన్న కాలనీలను గుర్తించి గతంలో సింగరేణి పైప్‌లైన్ ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. సింగరేణి, మున్సిపాలిటీ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కారల్‌మార్క్స్, కృష్ణకాలనీల్లో నీటి కొరత ఎక్కువగా ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని, సింగరేణి పైప్‌లైన్ ద్వారా నీటి సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సింగరేణి జీఎం బళ్లారి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

జడ్జికి మొక్కను అందిస్తున్న ములుగు బార్ అసోసియేషన్ సభ్యులు

సమస్యలు పరిష్కరించాలి

ములుగు రూరల్, ఏప్రిల్15 : ములుగు జిల్లా కోర్టులో న్యాయమూర్తులు, న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బార్ అసోషియేషన్ సభ్యులు సోమవారం హైకోర్టు పోర్ట్ ఫోలియో జడ్జి పుల్ల కార్తీక్‌ను కలిసి సమస్యలు తెలియజేశారు. ప్రైవేట్ వాహనంలో కొనసాగుతున్న కోర్టులో కక్షిదారులతో పాటు న్యాయవాదులు, సిబ్బంది సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం మంజూరు చేసిన స్థలంలో నూతన కోర్టు నిర్మాణం చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మస్రగాని వినయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు శ్యామ్‌ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కన్నోజు సునీల్‌కుమార్, న్యాయవాదులు నర్సిరెడ్డి, సారంగపాణి, భిక్షపతి, రాజ్‌కుమార్, విజయ్‌కుమార్, సూర్యం పాల్గొన్నారు.

ఆధారాలు లేకుండా తీసుకెళ్తున్న నగదును చూపిస్తున్న ఎస్సై వెంకటేశ్వర్‌రావు

ముమ్మరంగా వాహనాల తనిఖీ

వాజేడు, ఏప్రిల్ 15 : ఎన్‌కౌంటర్‌కు నిరసనగా మావోయిస్టులు సోమవారం బంద్‌కు పిలుపునిచ్చారు. దీంతో వాజేడు ఏజెన్సీలో పోలీసులు హై అలర్ట్ అయ్యారు. మండలంలోని గుమ్మడిదొడ్డి గ్రామ శివారు ఇప్పగూడెం క్రాస్‌రోడ్డు వద్ద వాజేడు ఎస్సై వెంకటేశ్వర్‌రావు, అయ్యవారిపేట వద్ద పేరూరు ఎస్సై గొర్ల రమేశ్ సీఆర్పీఎఫ్ పోలీసులతో కలిసి వాహన తనిఖీలు చేపట్టారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంతో పాటు వివిధ ప్రాంతాలకు వచ్చిపోయే వాహనాలను సోదాలు చేశారు. అనుమానితులను ప్రశ్నించి వదిలేశారు.

ఆధారాలు చూపని నగదు సీజ్

చింతూరు గ్రామానికి చెందిన కల్లూరి శ్రీనివాస్ బైక్ పై వస్తుండగా ఆపి తనిఖీ చేయగా అతని వద్ద రూ.80 వేలు నగదు దొరికింది. దానికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకపోవ డంతో నిబంధనల ప్రకారం సీజ్ చేసి జిల్లా గ్రీవెన్స్ సెల్ అధికారులకు పంపినట్లు ఎస్సై వెంకటేశ్వర్‌రావు తెలిపారు.

కాంగ్రెస్‌ను ఓడించాలి

గణపురం/కృష్ణకాలనీ, ఏప్రిల్ 15: రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా మోసం చేసిన కాంగ్రెస్‌ను వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని బీజే పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నం యుగంధర్, వెన్నంపల్లి పాపయ్య అన్నారు. సోమవారం గణపురం మండలం చెల్పూర్, భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి కాశింపల్లి, సెగ్గంపల్లి, జంగేడు, ఫక్కీర్‌గడ్డ కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ మహిళలకు రూ. 2,500, రైతులకు రూ. 15,000, కూలీలకు రూ. 12,000 ఇవ్వలేదని, రూ. 2 లక్షల రుణమాఫీ చేయలేదన్నారు. బీజేపీతోనే దేశానికి రక్షణ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు వేషాల సత్యవతి, అర్బన్ నాయకులు తుమ్మేటి రామ్‌రెడ్డి, జోరు కృష్ణ, రాజు, అనిల్, మౌనాకర్, గణపురం మండలాధ్యక్షుడు జిట్టబోయిన సాంబయ్య, ప్రధాన కార్యదర్శి పున్నంచందర్, సోషల్ మీడియా కన్వీనర్ సాయి పటేల్, జిల్లా నాయకులు నవీన్‌రావు, చం దా అశోక్, కంకణాల వంశీ, బిళ్ల దేవేందర్, నరేందర్, వేముల రమే శ్, రాజశేఖర్, భార్గవ్, ఇసంపెల్లి భారతి, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ప్లాట్లు అమ్మబడును

★వరంగల్ ట్రైసిటికి హైవేలను ఆనుకొని ఉన్న మా వెంచర్లలో ప్లాట్లు తక్కువ ధరలలో అమ్మబడును. సంప్రదించవలసిన సెల్ నెంబర్. 9701396797.
NTW-323041

WANTED

★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.
NT-136

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

- ఎన్నికల సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి
- ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- ఈవీఎం పంపిణీ కేంద్రం పరిశీలన

ములుగురూరల్, ఏప్రిల్ 15 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం ఆమె అదనపు కలెక్టర్లు శ్రీజ, మహేందర్‌జీ, ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా, ఎస్పీ డాక్టర్ పీ శబరీశ్‌తో కలిసి కలెక్టరేట్‌లోని ఈవీఎం గోదాంను సందర్శించడంతో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈవీఎంల పంపిణీ కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఈవీఎం గోదాంల వద్ద భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలన్నారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించవద్దని సూచించారు. క్లిష్టమైన, సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి సెక్టార్ రూట్ మ్యాప్‌లను తయారు చేయాలని ఆదేశించారు. పోలింగ్ శాతాన్ని పెంచేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎస్పీ శబరీశ్ మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులంతా సమష్టిగా కృషి చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పార్లమెంట్ ఎన్నికలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. వేర్వేరుగా కార్యక్రమంలో ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, డీఎస్పీ రవీందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరీశ్

సీఎంఆర్ ధాన్యం 30లోపు అందజేయాలి

సీఎంఆర్ ధాన్యాన్ని రైస్ మిల్లర్లు ఈ నెల 30 లోపు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. సోమవారం రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి ఆమె మాట్లాడుతూ 2023-24 వానకాలం సీజన్ సీఎంఆర్ ధాన్యాన్ని అందజేయాలన్నారు. రైస్ మిల్లర్ల యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ధాన్యం కొనుగోళ్లలో రైస్ మిల్లర్లు కోతలు విధిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, సివిల్ సప్లై అధికారి రాంపతి, మండల ప్రత్యేకాధికారులు, డీఆర్‌డీవో శ్రీనివాస్‌కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డీడబ్ల్యూవో స్వర్ణలతా లెనినా, డీపీవో స్వరూప, డీసీవో సర్దార్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచొద్దు

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పెండింగ్‌లో లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో 11 దరఖాస్తులు వచ్చాయి. వాటి పరిష్కార నిమిత్తం సిఫారసు చేశారు. ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించి ప్రభుత్వం ద్వారా వారికి సేవలందేలా చూడాలన్నారు. పరిష్కారానికి వీలు లేని సమస్య ఉన్నప్పుడు దరఖాస్తుదారుడికి అందుకు గల కారణాలను లిఖిత పూర్వకంగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు.

పాఠశాలల్లో సదుపాయాలు కల్పించాలి

అదనపు కలెక్టర్ శ్రీజ, డీఈవో పాణినితో కలిసి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులపై అధికారులతో కలెక్టర్ ఇలా త్రిపాఠి సమీక్షించారు. పాఠశాలల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసి త్వరగా పనులు చేపట్టాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పనులు పూర్తి కావాలని ఆదేశించారు.

మద్దతు ధరకు ధాన్యం విక్రయించాలి

భూపాలపల్లి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మల్హార్, ఏప్రిల్ 15 : యాసంగి ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు విక్రయించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని వల్లెంకుంట, మల్లారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. రైతులకు మద్దతుగా నిలిచేందుకు జిల్లా వ్యాప్తంగా 189 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏ గ్రేడ్‌కు రూ. 2,203, బీ గ్రేడ్ రకానికి రూ. 2,183 మద్దతు ధర కల్పించినట్లు తెలిపారు. కొనుగొలులో ఉన్న ఇబ్బందులు, మార్కెట్ ధరను దృష్టిలో ఉంచుకుని రైతులు ఒకేసారి కాకుండా దశల వారీగా ధాన్యాన్ని తీసుకురావాలని అదనపు కలెక్టర్ సూచించారు. కాగా, వల్లెంకుంటలో తాగునీటి సరఫరాపై అదనపు కలెక్టర్ ఆరా తీశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో నీటి ఎద్దడి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, ప్రత్యేకాధికారులు, కార్యదర్శి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలి

సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేశ్

కృష్ణకాలనీ, ఏప్రిల్ 15 : భూపాలపల్లి పట్టణంలోని ఎల్‌బీ నగర్‌లో అద్దెగదిలో నివాసముంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన కాజీపేట నరేశ్-సుమలత దంపతుల కూతురు అక్షయ అనారోగ్యంతో బాధపడుతున్నదని, దాతలు ఆదుకోవాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేశ్ కోరారు. దీపావళి రోజున టపాకాయలు కాలుస్తుండగా పాపకు రెండు కాళ్లు పూర్తిగా కాలిపోయి మంచంపైనే ఉంటున్నదన్నారు. సోమవారం ఆయన అక్షయ ఇంటికి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్లేశ్ మాట్లాడుతూ అక్షయ తల్లిదండ్రులు ఒక కాలు ఆపరేషన్ చేయించారని, ఆర్థిక స్థోమత లేక మరో కాలు ఆపరేషన్ చేయించలేదన్నారు. నరేశ్-సుమలతది రేగొండ మండలం జూబ్లీనగర్ గ్రామమని, భూపాలపల్లికి వచ్చి పెయింటింగ్ పనిచేస్తున్నట్లు చెప్పారు. దాతలు స్పందించి 99633 68628 నంబర్‌కు తోచిన సాయం అందించి ఆదుకోవాలని మల్లేశ్ కోరారు.

చిలువేరు సురేందర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఉద్యోగులకు బదిలీలు సహజం

ఎంఈవో చిలువేరు సురేందర్‌కు ఘనంగా వీడ్కోలు

గణపురం, ఏప్రిల్ 15 : ఉద్యోగులకు బదిలీలు సహజమని వక్తలు అన్నారు. ఇటీవల బదిలీపై వెళ్లిన మండలంలోని కొండాపూర్ హెచ్ఎం, మండల విద్యాశాఖాధికారి చిలువేరు సురేందర్‌కు సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు. మండల మానవ వనరుల అభివృద్ధి కార్యాలయంలో పీఆర్టీయూ మండలాధ్యక్షుడు బిల్ల రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కొండాపూర్ హెచ్ఎం ఎంవీ చారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సురేందర్, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ఏవీ రావుతో పాటు బదిలీపై వచ్చిన కొండాపూర్ హెచ్ఎం ఎంవీ చారి, కే సుధాకర్‌ను ఎంఈవో కొడపాక రఘుపతి, డీసీఈబీ కార్యదర్శి చంద్రశేఖర్, ఏసీజీ మండల రవీందర్‌రెడ్డి శాలువాలతో సత్కరించి మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో గణపురం, చెల్పూర్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు ఊరుగొండ ఉప్పలయ్య, అశోక్, డీటీఎఫ్ మండలాధ్యక్షుడు సామంతుల వీరయ్య, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మార్క సదయ్య, ఉపాధ్యాయులు అంజద్ పాషా, అక్బర్, సతీశ్, తిరుమల్‌రెడ్డి, రాచకొండ సాంబయ్య, శ్రీనివాస్, రాకేశ్‌వర్మ, ఉమాదేవి, సుజాత, అనిత, నరసింహమూర్తి, వెంకటస్వామి, రాజయ్య, రమేశ్, రాంబాబు, జ్యోతి, శ్రీనివాస్‌రెడ్డి, ఓదెలు, యుగంధర్, సీఆర్పీలు సతీశ్, రాజేశ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ ఇన్‌చార్జిగా రవియాదవ్

ములుగురూరల్, ఏప్రిల్ 15 : కాంగ్రెస్ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఓబీసీ ఇన్‌చార్జిగా ములుగు జిల్లా కేంద్రానికి చెందిన వంగ రవియాదవ్ నియామకమయ్యారు. టీపీసీసీ ఓబీసీ శాఖ నుంచి పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ములుగు జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడిగా పనిచేస్తున్న ఆయనను నియమించారు.

జైలు ఏర్పాటుకు జిల్లా స్థాయి కమిటీ సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాన న్యాయమూర్తి సూర్యచంద్రకళ

ములుగు రూరల్, ఏప్రిల్ 15 : ములుగు జిల్లాలో నూతన కారాగారం(జైలు) ఏర్పాటు చేసేందుకు సోమవారం కోర్టు ఆవరణలో జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రధాన న్యాయమూర్తి ఎస్.వి.పి. సూర్యచంద్రకళ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్పీ డాక్టర్ పీ శబరీష్‌తో పాటు న్యాయమూర్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ రాబోయే 50 ఏండ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ములుగు జిల్లాలో జైలు నిబంధన ప్రకారం కావాల్సిన సౌకర్యాలపై కమిటీ సభ్యులు చర్చించి నివేదికను రూపొందించినట్లు తెలిపారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి టీ మాధవి, జూనియర్ సివిల్ జడ్జి రామ్మోహన్‌రెడ్డి, కలెక్టరేట్ ఏవో పీ ప్రసాద్, నర్సంపేట సబ్ జైలు సూపరింటెండెంట్ కేఎన్ఎస్ లక్ష్మీకృతి, డీసీఆర్‌బీ డీఎస్పీ రాములు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

మహదేవపూర్, ఏప్రిల్ 15 : గ్రామాల్లో ప్రజలకు తాగు నీటి సమస్యలు తలెత్తకుండా జీపీ కార్యదర్శులు తగు చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి, డీఎల్‌పీవో వీరభద్రం ఆదేశించారు. సోమవారం మండలంలోని బెగ్లూర్ తదితర గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మిషన్ భగీరథ పైప్‌లను పరిశీలించారు. సక్రమంగా నీరు అందుతుందా? అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ఆయన వెంట జీపీ కార్యదర్శి దామోదర్‌రెడ్డి, సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

మిషన్ భగీరథ వాటర్‌ను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో వీరభద్రం

దళిత ద్రోహి బీజేపీని ఓడించాలి

డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్

కృష్ణకాలనీ, ఏప్రిల్ 15 : గడిచిన పదేళ్లలో దళిత వ్యతిరేక విధానాలకు పాల్పడిన బీజేపీని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్ అన్నారు. సోమవారం భూపాలపల్లి పట్టణంలోని కొమురయ్య భవన్‌లో జిల్లా అధ్యక్షుడు పీక రవికాంత్ అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయాన్ని సమాధి చేసే దిశగా బీజేపీ పాలన సాగుతున్నదన్నారు. బీజేపీ సర్కారు నూతన విద్యా విధానం పేరుతో దళితులను ఉన్నత విద్యకు దూరం చేసే కుట్రకు ఒడిగట్టిందన్నారు. బీజేపీ పాలనలో దళితులపైన దాడులు, దౌర్జన్యాలు 300 రెట్లు పెరిగాయన్నారు. నూటికి 60 శాతం మంది దళితులకు గుంట భూమి లేదని, 2022 నాటికి నిరుద్యోగ రేటు 8.4 నమోదైందని, బీజేపీ మతం ప్రాతిపదికగా దేశాన్ని పాలిస్తుందన్నారు. సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, రాసపల్లి భద్రయ్య, నేరెళ్ల జోసఫ్, పీక రవికాంత్, మరాటి కాంతారావు, పొనగంటి లావణ్య, దొంతుల రవీందర్, సకినాల మౌనిక, గాజుల మహేశ్, గోనెల తిరుపతి, లావణ్య శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అనిల్ కుమార్

చెక్కు అందజేస్తున్న బీఎం పందిళ్ల అశోక్ కుమార్, బ్యూరో ఇన్‌చార్జి గోపాల్

విలేకరి కుటుంబానికి 'నమస్తే' ఆర్థిక సాయం

చిట్యాల (మొగుళ్లపల్లి), ఏప్రిల్ 15 : పదేళ్లుగా 'నమస్తే తెలంగాణ' పత్రికలో మొగుళ్లపల్లి మండల విలేకరిగా పనిచేస్తున్న తంగళ్లపల్లి రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, సంస్థ వరంగల్ యూనిట్ బ్రాంచ్ మేనేజర్ పందిళ్ల అశోక్ కుమార్, బ్యూరో ఇన్‌చార్జి పిన్నింటి గోపాల్‌రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి అమ్ముల తిరుపతి సోమవారం సంస్థ నుంచి వచ్చిన రూ. 50 వేల చెక్కును రాజు భార్య మహితకు అందజేశారు. వారి వెంట టేకుమట్ల విలేకరి కొయ్యల రాము తదితరులు ఉన్నారు.

ఏఐటీటీ (సీటీఎస్) నోటిఫికేషన్ విడుదల

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 15 : ప్రభుత్వ ఐటీఐ కోర్సుల్లో ప్రైవేట్ అభ్యర్థిగా ఏఐటీటీ (సీటీఎస్) పరీక్ష రాసేందుకు నోటిఫికేషన్ విడుదలైందని భూపాలపల్లి ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ జగన్మోహన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 21 ఏళ్లు పైబడిన అభ్యర్థులు పరీక్ష రాసేందుకు అర్హులని, ఏప్రిల్ 19న సాయంత్రం 5 గంటలలోపు వరంగల్ ఐటీఐ క్యాంపస్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని అర్హులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

తాగునీటి కోసం రోడ్డుపై ధర్నా చేస్తున్న రేగడిపల్లి మహిళలు

నీళ్ల కోసం రోడ్డెక్కిన మహిళలు

మల్హార్, ఏప్రిల్ 15 : మండలంలోని తాడిచెర్ల గ్రామ 8వ వార్డు రేగడపల్లి మహిళలు సోమవారం నీళ్ల కోసం ఖాళీబిందెలతో రోడ్డెక్కి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేగడిపల్లికి పది రోజులుగా తాగు నీరందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేగడిపల్లిలో వేసిన రెండు బోర్లు ఎత్తిపోయాయని, ఇప్పటి వరకు మిషన్ భగీరథ నీళ్లు రాలేదని, తాగు నీటి కోసం అనేక అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై గ్రామ పంచాయతీ అధికారులకు అనేక సార్లు విన్నవించుకున్నప్పటికీ పట్టించుకున్న నాథుడే లేడన్నారు. దీంతో చేసేదేమీ లేక ఖాళీ బిందేలతో రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మహిళలు నీలం రాజేశ్వరి, రాగ లక్ష్మి, కుమ్మరి గౌరక్క, బొంతల ఐలక్క, దండిగ సమ్మక్క, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టుల బంద్ పాక్షికం

వెంకటాపురం(నూగూరు), ఏప్రిల్15 : తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌కు నిరసనగా మావోయిస్టులు ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం మండలంలో బంద్ పాక్షికంగా జరిగింది. ఉదయం నుంచి దుకాణాలు తెరుచుకోలేదు. మధ్యాహ్నం 12గంటల నుంచి యథావిధిగా సాగాయి. బ్యాంకులు తెరిచి ఉండగా బస్సులు, ఆటోలు నడిచాయి.

చికిత్స పొందుతూ మహిళ మృతి

టేకుమట్ల, ఏప్రిల్ 15 : పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ ఓ మహిళ ఆదివారం సాయంత్రం మృతి చెందినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. ఆయన కథనం మేరకు ద్వారకాపేటకు చెందిన కావటి రాజయ్యను అసిఫాబాద్ జిల్లా దహగాం మండలం చంద్రపల్లి గ్రామానికి చెందిన లక్ష్మి (35) రెండో విహహం చేసుకుంది. ఇటీవల ఆర్థిక విషయాల్లో తరచూ గొడవలు కాగా, ఈ నెల 12న లక్ష్మి తమ వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి పురుగుల మందు తాగింది. గమనించిన రాజయ్య వెంటనే చిట్యాలకు, అక్కడి నుంచి ఎంజీఎం, ఆ తర్వాత ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్న క్రమంలో మృతి చెందింది. మృతురాలి తండ్రి లక్కం శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

వాహనం సీజ్, ఇద్దరిపై కేసు నమోదు

స్వాధీనం చేసుకున్న వాహనం

ఏటూరునాగారం, ఏప్రిల్ 15 : నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా వాహనంలో తరలిస్తున్న ఆరు పశువులను స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ తెలిపారు. వివరాలిలా ఉన్నా యి.. మండల కేంద్రంలోని క్రాస్ రోడ్డు వద్ద హెడ్ కానిస్టేబుల్ రమేశ్, కానిస్టేబుళ్లు హరీశ్, శ్రీనివాస్ సోమవారం వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఏటూరునాగారం నుంచి హనుమకొండ వైపు వెళ్తున్న టాలీలో నాలుగు ఎద్దులు, రెండు దూడలను తరలిస్తున్నట్లు గుర్తించారు. వాటిని కోదాడలో విక్రయించేందుకు తీసుకెళ్తున్నట్లు ఎస్సై చెప్పారు. వాహన డ్రైవర్ కరీముల్లా, పశువుల యజమాని మండవ నరేశ్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టుకున్న పశువులను రాంపూర్‌లోని గోశాలకు పంపించినట్లు తెలిపారు.

అగ్నిమాపక మా